నేటికల్లా ఓటరు స్లిప్పులు పంపిణీ చేయండి

- హోం ఓటింగ్ పక్కాగా అమలు కావాలి
- ఎన్నికల కమిషన్ సీఈవో వికాస్‌రాజ్

హైదరాబాద్, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ): ప్రతి ఓటరుకు గురువారం కల్లా ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్స్ (వీఐఎస్) పంపిణీ పూర్తి చేయాలని క్షేత్రస్థాయి ఎన్నికల అధికారులకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ సీఈవో వికాస్‌రాజ్ ఆదేశించారు. తెలంగాణలో మొదటిసారిగా అమలవుతున్న 'హోం ఓటింగ్' విధానంపై సీఈవో వికాస్‌రాజ్ అధికారులతో సమీక్షించారు. వృద్ధులు, దివ్యాంగులకు ఇంటింటికి తిరిగి ఓటు వేసే హోం ఓటింగ్ విధానాన్ని ఈ నెల 26 కల్లా రాష్ట్రమంతటా పూర్తి చేయాలని ఆదేశించారు. దరఖాస్తు చేసుకొని ఓటు వేయలేని వారికి పోలింగ్ కేంద్రంలో ఓటు వేసే అవకాశం లేదని తెలిపారు. రాష్ట్రంలో 3.26 కోట్ల ఓటర్లుండగా, ఇప్పటి వరకు 2.20 కోట్ల ఓటర్ల స్లిప్పులను పంపిణీ చేశారని, ప్రతి ఓటరుకు స్లిప్పులు అందేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని బీఎల్‌వోలకు సూచించారు. రాష్ట్రంలో ఇప్పటికే 40.72 లక్షల ఓటరు కార్డుల ముద్రణ పూర్తయ్యిందని, అర్హులైన వారికి పంపిణీ చేశారని చెప్పారు. మిగిలిన వారికి రెండురోజుల్లో పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఎన్నికలకు అవసరమైన ఈవీఎంలను అన్నింటిని జిల్లా కేంద్రంలో అందుబాటులో ఉంచారని తెలిపారు. మాడల్ పోలింగ్ స్టేషన్లు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టి పడేలా చేయాలని, ప్లాస్టిక్ రహిత, పర్యావరణ హితమైన, పండుగ వాతావరణంలో పోలింగ్ జరిగేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

క్లోన్ ఫింగర్ ప్రింట్స్‌తో 10 లక్షలు లూటీ

- సూత్రధారి సహా ఆరుగురి అరెస్టు
- మరో ముగ్గురి కోసం గాలింపు
- బాధితులకు 5 లక్షలు అప్పగింత

వివరాలు వెల్లడిస్తున్న జేసీపీ గజారావు

హైదరాబాద్ సిటీబ్యూరో, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ): అక్రమంగా సేకరించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల నుంచి వేలిముద్రలను క్లోనింగ్ చేయడం ద్వారా బ్యాంకు ఖాతాలు ఖాళీ చేస్తున్న ఓ ముఠా పోలీసులకు పట్టుబడింది. మొత్తం 9 మంది సభ్యులతో కూడిన ఈ ముఠాలో ఆరుగురిని సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. వారిలో కీలక సూత్రధారి అసాధారణ్ అలియాస్ రూపేశ్, ఫినో పేమెంట్స్ బ్యాంక్ బిజినెస్ కరస్పాండెంట్ కే శ్రీనుతోపాటు ఉదయ్‌కిరణ్, మహ్మద్ అయాన్, నరేంద్ర, శివకృష్ణ అనే వ్యక్తులు ఉన్నారు. రఫీ, యువరాజ్, తరుణ్ అనే మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నామని హైదరాబాద్ జేసీపీ (క్రైమ్స్) గజారావు భూపాల్ బుధవారం విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. నిందితులు ఖమ్మంలోని ఈ-సేవ కేంద్రం నుంచి 2,500 ల్యాండ్ రిజిస్ట్రేషన్ పత్రాలను డౌన్‌లోడ్ చేసి ఫింగర్ ప్రింట్స్‌ను సేకరించారని, వాటి ద్వారా వెయ్యి ఫింగర్ ప్రింట్స్‌ను క్లోనింగ్ చేశారని వివరించారు. వాటిని పీఓఎస్ (పాయింట్ ఆఫ్ సేల్) మిషన్‌లో ఉపయోగించి దాదాపు రూ.10 లక్షలు కాజేసినట్టు తెలిపారు. అందులో రూ.5 లక్షలు స్వాధీనం చేసుకుని బాధితులకు అప్పగించామని, మిగిలిన సొమ్ము కోసం ఆరా తీస్తున్నామని చెప్పారు. సమావేశంలో సైబర్ క్రైమ్స్ డీసీపీ కవిత, ఏసీపీ శివమారుతి పాల్గొన్నారు.

ఇంటి వద్దే ఓటు వేసిన 9 వేల మంది ఓటర్లు

26 కల్లా ఓటింగ్ ప్రక్రియ పూర్తికి ఎన్నికల సంఘం ఆదేశాలు

హైదరాబాద్, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో 9 వేల మంది ఓటర్లు ఇంటి వద్దే తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు. వీరిలో దివ్యాంగులు, 80 ఏండ్ల పైబడిన వారు, అత్యవసర సేవలందించే 13 శాఖల అధికారులు, ఉద్యోగులు ఉన్నారు. వీరికోసం ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించింది. దీంతో ఓటింగ్‌కు 12 డీ ఫాం ద్వారా 29,267 మంది దరఖాస్తు చేసుకొన్నారు. వీరిలో ఇప్పటివరకు 9,174 మంది తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారని ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకొనే వారికి ఓటింగ్ ప్రక్రియను ఈ నెల 26 కల్లా పూర్తి చేయాలని ఆర్‌వోలకు ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఈ ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు. ఇంటి వద్ద ఓటు వేసే ప్రక్రియను వీడియో రికార్డు చేస్తున్నారు. ఆ ఓట్లను భద్రపరిచి ఓట్ల లెక్కింపు రోజున మొదట లెక్కిస్తారు.

21 వరకు ఇంటి వద్ద ఓటు వేసిన ఓటర్లు

12 డీ ఫాం ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు **29,267**	ఓటు హక్కు వినియోగించుకొన్న ఓటర్లు **9,174**	ఓటు హక్కు దరఖాస్తు చేసుకొన్న 80 ఏండ్ల పైబడిన వారు **17,105**
ఓటు హక్కు వినియోగించుకొన్న 80ఏండ్ల పైబడిన వారు **6,226**	ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకొన్న దివ్యాంగులు **9,964**	ఓటు హక్కును వినియోగించుకొన్న దివ్యాంగులు **2,884**
ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకొన్న అత్యవసర సేవల ఉద్యోగులు **2,198**	ఓటు హక్కు వినియోగించుకొన్న అత్యవసర సేవల ఉద్యోగులు **64**	

777 కోడ్ ఉల్లంఘన కేసులు

హైదరాబాద్, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ): అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటి నుంచి రాష్ట్రంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులపై 777 కోడ్ ఉల్లంఘనల కేసులు నమోదయ్యాయి. ఇందులో కొన్ని ఫిర్యాదులు ఉండగా, మరికొన్నింటిని సుమోటోగా తీసుకొని ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఇందులో అత్యధికంగా ప్రతిపక్ష పార్టీల నేతలు ఉన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టడం, బహుమతులు, హెల్మెట్లు, చీరలు, డబ్బులు పంపిణీ చేయడం, స్థానికంగా అనుమతులు తీసుకోకుండా ప్రచారం చేయడం, దౌర్జన్యాలకు పాల్పడటం లాంటి కేసులున్నాయి. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు కొండా సురేఖ, పీ సుదర్శన్‌రెడ్డి, వొడితెల ప్రణవ్‌రావు, కేపీ వివేకానంద, పుట్ట మధు, కవ్వంపల్లి సత్యనారాయణ, దొంతి మాధవరెడ్డి, కూన శ్రీశైలంగౌడ్, రాంచంద్రునాయక్, మల్‌రెడ్డి రంగారెడ్డి, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, మామిడాల యశస్వినిరెడ్డి, మధు యాష్కి, కంది శ్రీనివాస్‌రెడ్డి, మైనంపల్లి హన్మంతరావు, వడ్లూరి లక్ష్మణ్‌కుమార్, మైనంపల్లి రోహిత్‌రావు తదితరులపై కేసులు అయ్యాయి.

కారు డోర్లలో కోటీ 20లక్షలు !

- నాచారంలో పట్టుకొన్న పోలీసులు

ఉప్పల్, నవంబర్ 22: ఎన్నికల కోడ్ నేపథ్యంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం నాచారంలో రూ.కోటి 20 లక్షల నగదు పోలీసులకు పట్టుబడింది. హైదరాబాద్‌లోని హబ్సిగూడ నుంచి భువనగిరి వెళ్తున్న కారును నాచారం వద్ద పోలీసులు తనిఖీ చేయగా, భారీ మొత్తంలో నగదు బయటపడింది. కారు డోర్లలో దాచిపెట్టిన రూ.కోటి 20లక్షల నగదును పోలీసులు సీజ్ చేసి, కొత్తపేటకు చెందిన సుధీర్‌రెడ్డి, డ్రైవర్ శరత్‌ను అదుపులోకి తీసుకొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ పెంచండి

హైదరాబాద్, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ): సింగరేణి సహకోలిండియా రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్‌ను తక్షణమే పెంచాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ కోరింది. ఈ మేరకు బుధవారం కోలిండియా చైర్మన్‌కు ఆ సంఘం అధ్యక్షుడు రామచందర్‌రావు, ప్రధాన కార్యదర్శి బానయ్య ఈ-మెయిల్ చేశారు. 1998 నుంచి పెన్షన్‌ను పెంచకపోవడంతో రిటైర్డ్ ఉద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని చెప్పారు. పెరుగుతున్న ధరలు, వైద్య ఖర్చులకు పెన్షన్ సరిపోవడం లేదని, పెన్షన్‌ను పెంచాలని విజ్ఞప్తి చేశారు.

విశాఖలో ఘోర రోడ్డు ప్రమాదం

లారీని ఢీకొట్టిన స్కూల్ పిల్లల ఆటో

హైదరాబాద్, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ): విశాఖపట్నంలోని సంగం శరత్ థియేటర్ జంక్షన్ వద్ద బుధవారం ఉదయం స్కూల్ పిల్లల ఆటో వేగంగా లారీని ఢీకొట్టింది. ఈ ఘటనలో 8 మంది విద్యార్థులతో పాటు ఆటో డ్రైవర్ గాయపడగా, ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ప్రమాదంలో గాయపడిన విద్యార్థులు మధురవాడలోని భాష్యం స్కూల్ విద్యార్థులుగా పోలీసులు గుర్తించారు.

కృష్ణా జలాల పంపిణీపై విచారణ కొనసాగాల్సిందే

- ట్రిబ్యునల్ ఎదుట తెలంగాణ సర్కారు పట్టు
- ఏపీ అభ్యంతరాలను తిరస్కరించిన ట్రిబ్యునల్
- విచారణ జనవరి 22-24వ తేదీలకు వాయిదా

హైదరాబాద్, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ): కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నూతన మార్గదర్శకాల మేరకు కృష్ణా జలాల పంపిణీకి సంబంధించిన విచారణ కొనసాగాల్సిందేనని బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ ఎదుట తెలంగాణ ప్రభుత్వం బలంగా వాదనలు వినిపించింది. ఏపీ అభ్యంతరాలను తీవ్రంగా ఆక్షేపించింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 సెక్షన్ 89 మార్గదర్శకాల ప్రకారం కాకుండా అంతర్రాష్ట్ర జలవివాదాల చట్టం-1956 సెక్షన్ 3 ప్రకారం కృష్ణా జలాలను తెలంగాణ, ఏపీ మధ్య న్యాయమైన వాటాలను పంచాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం గతంలోనే కేంద్రాన్ని కోరింది. తెలంగాణ విజ్ఞప్తి మేరకు కృష్ణా జలాల వివాదాల ట్రిబ్యునల్ 2(కేడబ్ల్యూడీటీ)కు కేంద్రం నూతన మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ నేపథ్యంలో ట్రిబ్యునల్ చైర్మన్ జస్టిస్ బ్రిజేశ్‌కుమార్ నేతృత్వంలో ఢిల్లీలో బుధవారం విచారణ కొనసాగింది. కేంద్రం నూతనంగా జారీ చేసిన మార్గదర్శకాలపై అభ్యంతరాలను తెలుపుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశామని, ఈ నేపథ్యంలో ట్రిబ్యునల్ విచారణను వాయిదా వేయాలని ఏపీ వాదించింది. దీనిపై తెలంగాణ తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేసింది. కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా దక్కక ఇప్పటికే తెలంగాణ తీవ్రంగా నష్టపోయిందని, విచారణను త్వరితగతిన పూర్తి చేయాలని కోరింది. ఇరు రాష్ట్రాల వాదనలు విన్న తరువాత ఏపీ వాదనలను ట్రిబ్యునల్ చైర్మన్ బ్రిజేశ్‌కుమార్ తోసిపుచ్చారు. ఏపీ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఎలాంటి స్టే విధించలేదని, ఈ నేపథ్యంలో ట్రిబ్యునల్ విచారణ నూతన మార్గదర్శకాల మేరకు కొనసాగుతుందని స్పష్టం చేశారు. విచారణకు సంబంధించిన అంశాలను ఆరు వారాల్లోగా నివేదించాలని ఇరు రాష్ట్రాలను ఆదేశించారు. విచారణను జనవరి 22 నుంచి 24వ తేదీలకు వాయిదా వేశారు.

తెలంగాణ ఫుడ్స్
IDA, నాచారం, హైదరాబాద్-500076, ఫోన్ నం.: 27152207, 08 & 09
టెండర్ ప్రకటన
No. TF/GG/Tender/Wheat/Trptn/FCI/WBNP/AP&TG/1330/2023-24 తేది: 22-11-2023
FCI, చర్లపల్లి నుండి తెలంగాణ ఫుడ్స్, IDA-నాచారం & పూసా గోడౌన్స్, చెంగిచెర్ల, మేడ్చల్-RR.జిల్లాకు 40,000 MTs గోధుమ రవాణా కొరకు తెలంగాణ ఫుడ్స్ టెండర్లు కోరుతోంది. వివరాల కొరకు 23-11-2023న మ. 3.00గం. నుండి వెబ్‌సైట్ https://tender.eprocurement.gov.in మరియు వెబ్‌సైట్:https://tfoods.telangana.gov.inను దర్శించండి.
సం/- మేనేజింగ్ డైరెక్టర్
DIPR RO No.8352-PP/CL/Advt/1/2023-24, Dt: 22/11/2023

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర నీటి సరఫరా & మురుగునీటి పారుదల మండలి
O/o. చీఫ్ జనరల్ మేనేజర్ (Engg), O&M సర్కిల్-II, S.R. నగర్, హైదరాబాద్-38, T.S.
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

ఇ-టెండరు ప్రకటన నెం. & తేది	పని పేరు	సుమారు అంచనా కాంట్రాక్టు విలువ
EP-947/CGM(E)/ O&MC-II/ MOM/ Pumping Stations/ BS/ M.S Maqtha/ Somajiguda/2023-24, Dt:21.11.2023.	ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ సెక్షన్, EAMC-V, O అండ్ M డివిజన్ నెం. VI పరిధిలో 20 MLD STP M.S.మక్తా మరియు రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ మెయిన్ రోడ్, అయ్యప్ప స్వామి గుడి B.S.మక్తాకు (ట్రీటెడ్ సీవేజ్ పంపింగ్ స్టేషన్ వద్ద సీవేజ్ పంపింగ్ స్టేషన్ యొక్క మ్యానింగ్, ఆపరేషన్ మరియు నిర్వహణ (MOM) (24 నెలల కాలవ్యవధి కొరకు).	రూ.128.50 లక్షలు

(1) ఆన్‌లైన్‌లో బిడ్ డాక్యుమెంట్ల డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 29-11-2023 నుండి. (2) సంబంధిత చీఫ్ జనరల్ మేనేజర్ (Engg) పేరు & చిరునామా: చీఫ్ జనరల్ మేనేజర్ (Engg), O&M సర్కిల్-II, HMWSSB, S.R.నగర్, హైదరాబాద్-500 038. (3) సమాచారమును నిర్దిష్టముగా 'ZIP' ఫార్మాట్‌లో అప్‌లోడ్ చేయవలసిందిగా కాంట్రాక్టర్లు/సంస్థలు కోరబడుతున్నారు. (4) తదుపరి వివరాలను https://www.tender.telangana.gov.inలో చూడవచ్చును.
సం/- చీఫ్ జనరల్ మేనేజర్ (Engg), O&M సర్కిల్-II, S.R. నగర్, హైదరాబాద్-38, T.S.

రేపే బ్రహ్మాండమైన విడుదల
WITNESS THE STREET SMARTNESS OF OUR HEADCONSTABLE RAMAKRISHNA
సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00 | విజేత ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00 | విమల్ ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00 | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15,6.00,9.15
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00 | తాళ్ళూరి కాంప్లెక్స్- ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00 | శివరంజని ఎ/సి - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00 | లక్ష్మి 70 ఎ/సి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00 | స్వప్న 35 - కాటేదాన్ 11.00,2.00,6.00,9.00
PRASADS ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 4.45,10.45
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్
Cinépolis మంజీర మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
Cinépolis డి.ఎస్.ఎల్ - ఉప్పల్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinépolis సుధ - శాలిబండ
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 1.30,7.40,10.40PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 1.40,4.40,7.40,10.40PM
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 4.50,10.40PM
INOX సత్వనెక్లిస్ మాల్ - కవాడిగూడ 7.40,10.50PM
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 2.00,7.50,10.50PM
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
మీరజ్ సినిమాస్ - చందానగర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
లక్ష్మీనరసింహ - మియాపూర్
AMR ఎఎంఆర్ - మౌలాలి
PLATINUM ప్లాటినమ్ - అమీర్‌పేట్ 4.30,10.00PM
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 1.25,7.30,10.25PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 1.30,4.35,7.30,10.30PM
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 1.30,7.20,10.25PM
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 1.15,7.15,10.15PM
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 1.00,4.25,7.20PM
సినీప్లానెట్ - కొంపల్లి 7.25,10.35PM
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 1.50,7.30,10.40PM
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 4.50,10.40PM
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 1.45,7.40,10.30PM
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 1.15,7.35,10.40PM
ASIAN లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ 2.30,6.15,9.30PM
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15PM
ASIAN షా కాంప్లెక్స్ - చింతల్ 2.45,9.30PM
PLATINUM ప్లాటినమ్ - గచ్చిబౌలి 3.30,8.30PM
జెపి ఎ/సి - చందానగర్ 1.20,4.40,7.20,10.25PM
వరంగల్ జిల్లా: జెమిని ఎ/సి - వరంగల్; PVR ఎస్2 ఎ/సి - వరంగల్; ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ; లక్ష్మి ఎ/సి - మహబూబాబాద్; స్వర్ణ కళామందిర్ - జనగాం; కాకతీయ ఎ/సి -పరకాల; బాలాజీ ఎ/సి - ములుగు
ఖమ్మం జిల్లా: శ్రీనివాస ఎ/సి - ఖమ్మం; మహేశ్వరి ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం; శాంతి 70 ఎ/సి - మధిర; సత్యభాస్కర్ - మణుగూర్; తార్ సినిమాస్ ఎ/సి - పాల్వంచ
కరీంనగర్ జిల్లా: శివ 70 ఎ/సి - కరీంనగర్; ASIAN ముక్త శ్రీనివాస - కరీంనగర్; SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్; ఊర్వశి ఎ/సి - గోదావరిఖని; దుర్గ 70 ఎ/సి - జగిత్యాల; కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల
నిజామాబాద్ జిల్లా: సటరాజ్ ఎ/సి - నిజామాబాద్; పివిఆర్ వేణుమాల్ - నిజామాబాద్; JUSTICE గీతా ఉషా ప్రసాద్ - నిజామాబాద్; పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్; ప్రియా డీలక్స్ - కామారెడ్డి
మహబూబ్‌నగర్ జిల్లా: AVD ఎ/సి - మహబూబ్‌నగర్; వెంకటేశ్వర ఎ/సి - వనపర్తి; సాయిబాబా ఎ/సి - షాద్‌నగర్; SVC ఐటి మల్టీప్లెక్స్ - గద్వాల; PARTHA పార్థసారథి - కల్వకుర్తి; Dolby Sound System Fully Renovated
నల్గొండ జిల్లా: ఏషియన్ తిరుమల - నల్గొండ; శ్రీనివాస ఎ/సి - మిర్యాలగూడ; తిరుమల ఎ/సి - సూర్యాపేట్; రంగ 70 ఎంఎం ఎ/సి - కోదాడ; విష్ణురామ్ సినిమాస్ - కోదాడ; అంజిరెడ్డి ఎ/సి - చౌటుప్పల్; రామకృష్ణ ఎ/సి - నకిరేకల్; మనోజ్ ఎ/సి - దేవరకొండ
ఆదిలాబాద్ జిల్లా: సటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్; SVC జెమిని ఎ/సి - మంచిర్యాల; వెంకటేశ్వర ఎ/సి - మంచిర్యాల; వెంకటరమణ - సిరిపూర్‌కాగజ్‌నగర్; కమల 70 ఎ/సి - బైంసా
మెదక్ జిల్లా: సటరాజ్ 70 ఎ/సి - సంగారెడ్డి; మహేశ్వరి ఎ/సి - సదాశివపేట్
రంగారెడ్డి జిల్లా: శాంతిమహల్ ఎ/సి - తాండూర్; సినీమ్యాక్స్ ఎ/సి - వికారాబాద్
రాయచూరు: మిరజ్ సినిమాస్ - రాయచూరు
GEETHA FILM DISTRIBUTORS

BLOCKBUSTER DAWATH 5వ వారం
భగవంత్ కేసరి I DON'T CARE
సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
భ్రమరాంబ - కూకట్‌పల్లి 6.30,9.45 | ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00 | సాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00
వినోద ఎ/సి - ఖమ్మం | SVC జెమిని ఎ/సి - మంచిర్యాల | వెంకటేశ్వర - ఏటూర్‌నాగారం
లలిత మహల్ - నిజామాబాద్ | SVC సినిమా ఎ/సి - గద్వాల | శ్రీమాదవ్ 70 ఎ/సి - ఐజా
రాఘవ ఎ/సి - మిర్యాలగూడ | పరమేశ్వరి ఎ/సి - కొత్తగూడెం | అలంకార్ ఎ/సి - సూర్యాపేట్

కీడా కోలా 3వ వారం
ASIAN సినీ ప్లానెట్ - కొంపల్లి 1.35,4.15,6.45
AMB ఎఎంబి - గచ్చిబౌలి 11.00,10.40
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 1.45
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 1.25,7.40PM
సినీప్లానెట్ - కొంపల్లి 1.35PM
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 1.40PM
ASIAN ఏషియన్ రాధిక - కాప్రా 4.50PM
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 1.45,8.00
ఎం.జె.ఆర్ - నారపల్లి 7.45PM
PVR సెంట్రల్ -పంజాగుట్ట 1.50PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 8.20PM
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 1.30,8.20
PVR గలేరియా - పంజాగుట్ట 4.55PM
PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 4.50PM
PVR ఏట్రియం - గచ్చిబౌలి 7.35PM
PVR యస్2 - మల్లాపూర్ 7.50PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.00,8.20PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.30,8.00PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.40PM
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 7.50PM
మీరజ్ - ఐడిపిఎల్ 7.50PM
మీరజ్ - చందానగర్ 7.50PM
ఎఎఎ - అమీర్‌పేట్ 4.35PM
Cinépolis మంజీర మాల్ - కూకట్‌పల్లి 10.45PM
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 4.45PM
Cinépolis డి.ఎస్.ఎల్. - ఉప్పల్ 2.15,8.20PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 11.30,8.20
Cinépolis సుధ - శాలిబండ 2.15,8.20PM
INOX జివికె - బంజారాహిల్స్ 1.40PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 7.50PM
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 4.50PM
INOX సత్వనెక్లిస్ - కవాడిగూడ 5.00PM
INOX అశోక - వై.జంక్షన్ 8.00PM
AMR ఎఎంఆర్ -మౌలాలి 2.30,8.20
PLATINUM ప్లాటినమ్ - అమీర్‌పేట్ 10.00PM
TIVOLI సికింద్రాబాద్ 11.30,8.00PM
PLATINUM ప్లాటినమ్ - గచ్చిబౌలి 12.00PM
జెపి - చందానగర్ 1.40,7.35PM

విజయవంతమైన 2వ వారం
PANDYAA WESTERN STORY
జిగర్ తండా DOUBLE X
మెగా 70 ఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15,9.45PM
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 6.15,9.45PM
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 1.25,7.05
PVR ఫోరంమాల్ ఎ/సి - కూకట్‌పల్లి 10.50PM
PVR గలేరియా - పంజాగుట్ట 3.40PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.05PM
Cinépolis మంజీర మాల్ - కూకట్‌పల్లి తమిళ్: 6.55PM
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి తమిళ్: 7.20PM
Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 4.50 PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 4.50PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.10PM
ASIAN లక్ష్మీ కళ - మూసాపేట్ 6.15PM
ఎఎఎ - అమీర్‌పేట్ 1.05,7.20
AMR ఎఎంఆర్ - మౌలాలి 1.00,7.15
PLATINUM ప్లాటినమ్ - అమీర్‌పేట్ 4.00PM
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.20PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 1.20,7.25PM
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 4.15,10.20PM
ASIAN ఏషియన్ రాధిక - కాప్రా 4.20PM
సినీప్లానెట్ - కొంపల్లి 4.05,10.40
PLATINUM ప్లాటినమ్ ఎ/సి - గచ్చిబౌలి 10.55PM
జెపి - చందానగర్ 4.20,10.25PM

BLOCKBUSTER నేడే చూడండి
SPARK LIFE
సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
కుమార్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30,6.30,9.30 | అంజలి ఎ/సి - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15 | SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
ASIAN లక్ష్మీ కళ - మూసాపేట్ 7.00PM | అమీర్‌పేట్ 1.35,7.25 | AMB గచ్చిబౌలి 10.10,7.20 | తాళ్ళూరి - ఇ.సి.ఐ.ఎల్ 2.15,9.15
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 12.30,7.10
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.25,10.40
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.00,7.40
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 1.00,7.10,10.40
PVR గలేరియా - పంజాగుట్ట 1.00,4.30,7.40,10.50
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.35,2.05,7.20
PVR పివిఆర్ - మూసారంబాగ్ 4.20,11.00
PVR ప్రెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి 1.55,10.30
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.10,11.00
PVR ATRIUM -గచ్చిబౌలి 1.30,11.00
PVR ఎస్2 - మల్లాపూర్ 1.30,10.30
Cinépolis మంజీర - కూకట్‌పల్లి 3.50,9.45
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 1.15,7.00,10.30
Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 12.10,7.35
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 4.25,7.40,11.00
Cinépolis సుధ - శాలిబండ 1.45,11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.50,10.30
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.25,4.20,10